వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
కడప శనివారం 25 నవంబర్ 2023

# ఈనెల 26న డా.ఇండ్ల రామసుబ్బారెడ్డికి ఘన సన్మానం..




కడప కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త: కడప జిల్లాకు చెందిన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డా.ఇండ్ల రామ సుబ్బారెడ్డిని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం వైఎస్ఆర్ లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించింది. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నవంబరు 1వ తేదీన విజయవాడలోసీఎం జగన్, వవర్నర్ అబ్దుల్ నజీర్ చేతులమీదుగాడా.రామసుబ్బాంరెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కడప పట్టణంలోని పలు సంస్థల తరుపున డా.ఇండ్లకు ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, జిల్లాకు చెందిన పలువురు శాసనసభ్యులు, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్‌కౌశల్ సమక్షంలో ఘన సన్మానం ఏర్పాటు చేశారు. వచ్చే ఆదివారం 26న ఉదయం 10 గంటలకు మున్సిపల్ స్టేడియంలోని ఐఎంఏ హాలులో కార్యక్రమం జరుగుతుందని డా.రమసుబ్బారెడ్డి తెలిపారు

# భారత రాజ్యాంగాన్ని గౌరవిద్దాం

## - రాజంపేట స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శంకర్



కడప వైద్యవిభాగం, నవంబరు 24, ప్రభాతవార్త: ప్రపంచ దేశాలలో అతి పెద్ద రాజ్యాంగమని స్వతంత్ర భారతదేశానికి దిశా నిర్దేశం చేసి భారత పౌరులను అందరిని ఏకం చేసింది మన రాజ్యాంగమని అటువంటి రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలని రాజంపేట స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ శంకర్ పిలుపునిచ్చారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో రిమ్స్ నర్సింగ్ కళాశాల సెమినార్ హాలులో ముందస్తు రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మరో అతిథి రిమ్స్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.హేమగిరి కుమారి రాజ్యాంగ ప్రతిజ్ఞన చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల అధ్యాపకులు, నాగశేషమ్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మాబూచాన్, కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీరు చరణ్, షేక్ ఆయేషా, ప్రియా, షేక్ సాహెబ్, మరియు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు,

# అంతా మా ఇష్టం..

- ఇంటి స్థలాల పంపకంలో గ్రామ కమిటీ తిరకాసేమిటి తిరుమలేశా
- సింహ భాగం నాకంటే నాకే అంటున్న కమిటీ సభ్యులు
- కుదరని సయోధ్య- ఇంటి స్థలాల పంపిణీల గందరగోళం





ఓబులవారిపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మంగంపేట ఏపీఎండీసీ పరిధిలో ఉన్న మూడు గ్రామాలైన పునరావాస గ్రామాలకు ఇంటి స్థలాల విషయంలో అంతా మా ఇష్టం అనే పదానికి నిలువెత్తు నిదర్శనంగా మారుతున్నాయి. గ్రామ కమిటీ పేరుతో కొంత మంది సభ్యులు సింహభాగం నాకు ఇవ్వాలంటే కాదు నాకు ఇవ్వాలని కమిటీ సభ్యుల మధ్య సయోధ్య కుదరక మల్ల గుల్లాలు పడుతున్నారు. ఇంటి స్థలాల పంపకంలో మరో పక్క గందరగోళం రేకెత్తిస్తోందని మూడు గ్రామాల ప్రజలు ముక్కున వేలేసుకునేలా కమిటీ సభ్యులు ప్రవర్తిస్తున్నారనే అభియోగాలు, ఆరోపణలు లేకపోలేదు. కమిటీ పేరుతో మూడు గ్రామాల ప్రజలకు శఠగోపం పెడుతున్నారనే విమర్శలు గుప్పిస్తున్నాయి. తమ సొంత లాభాల కోసమే కమిటీని చేసుకున్నారని కమిటీ సభ్యులు వారి వారి స్వలాభాలు చూసుకుంటూ గ్రామ ప్రయోజనాలను విస్మరిస్తున్నారన్న విమర్శలూ లేకపోలేదు. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోలేదన్న ఆరోపణలూ ఉన్నాయి. ఆర్అండ్ఆర్ చట్టం ప్రకారం ఇక్కడ ఇంటి స్థలాలు లేకుండా కొందరు పెద్దలు ఇంటి స్థలాలను దక్కించుకొని కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు ఆమ్యామ్యాలు సమర్పించుకుంటూ కమీషన్ల పర్వం కొనసాగుతున్నట్లు సమాచారం. ఇంటి స్థలాలు బలగం, పలుకుబడి, పరపతి ఉన్న వారికి అధికంగా పంపిణీ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో 700 పైగా ఇంటి స్థలాల లేఅవుట్‌లో ఉన్నా ఇప్పటికి మిగులుగా 50 ప్లాట్లు అదనంగా ఉండగా వాటిని కూడా స్వాహా చేసేందుకు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనప్పటికీ అధికంగా కుటుంబ సభ్యులకు మించి ఇంటి స్థలాలు దక్కించుకొని అత్యాశతో అదనంగా కొన్ని స్థలాలను కాజేసేందుకు కంకణం కట్టుకున్నారన్న ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ చూపి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు మంజూరు చేసి న్యాయబద్ధంగా సింహ భాగమైన ముందు పక్క ఇంటి స్థలాలను లాటరీ పద్ధతి ద్వారా అయినా లేక గ్రామస్థుల ఆమోదం మేరకు ప్రజల కోరిక మేరకు ఇంటి స్థలాలను పంపిణీ చేయాలని పునరావాస గ్రామస్థులు కోరుతున్నారు.

# ఓటరు జాబితాకు సంబంధించిన అని ఫారాలు పూర్తి చేయాలి

- యువ ఓటర్లు నమోదుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- రాష్ట్రస్థ ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా..



రాయచోటి, నవంబరు 24, ప్రభాతవార్త: ఓటరు జాబితాకు సంబంధించి వచ్చిన అన్ని పత్రాలను పెండింగ్ లేకుండా తక్షణమే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ఓటర్ల నమోదు ముసాయిదా జాబితాలో ఓటర్ల చేర్పులు, తొలగింపులు, సవరణలు, రాజకీయ పార్టీల ఫిర్యాదులు, ఎపిక్ కార్డుల ప్రింటింగ్, పంపిణీ తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గిరీష పీఎస్ కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీలేఖ, డీఆర్వో సత్యనారాయణ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రెజ్లింగ్ క్రీడకు అంతర్జాతీయంగా ప్రాముఖ్యత

## ప్రతిభ చూపితే అద్భుత అవకాశాలు

## జెఎన్‌టియుఎ స్పోర్ట్స్ సెక్రటరి బి.జోజిరెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త
రెజ్లింగ్ క్రీడకు అంతర్జాతీయంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ క్రీడలో ప్రతిభ చూపే విద్యార్థులకు, క్రీడాకారులకు అద్భుత అవకాశాలు ఉంటాయని జెఎన్‌టియు అనంతపురం యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరి బి.జోజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జెఎన్‌టియు ఇంటర్ యూనివర్శిటీ రెజ్లింగ్ ఎంపికలు నిర్వహించారు.

4లో



# క్రీడల్లో ఖ్యాతిని పెంచండి

## ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి ప్రాంతంలో ఇటీవల జరిగిన కబడ్డీ, పలురకాల క్రీడలను నియోజకవర్గానికి చెందిన ముఖ్యులు పాల్గొని విజయవంతంగా గెలిచిన సందర్భంలో చిన్నారులకు అభినందనలు తెలియజేస్తూ జాతీయ స్థాయిలో వీరు అభినందనలతో విజయావకాశాలను పొందాలని కోరుతున్నట్లు వారు పేర్కొన్నారు. ముఖ్యంగా అండర్-17 ద్వారా కబడ్డీ క్రీడల్లో నిలిచిన మన నియోజకవర్గం నుండి రాష్ట్రస్థాయికి 5 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో హర్షించదగ్గ విషయమని, వారికి ఘనంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అభినందనలు తెలియజేసి విద్యార్థులను అభినందించి వారిని అత్యున్నతస్థాయికి ఎదిగేవిధంగా వారిని ప్రోత్సహించడం అత్యంత గొప్ప విషయమని విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రాజు అన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో క్రీడాకారులు అండర్-14 ద్వారా జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారులను రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అద్భుతంగా అభినందించి వారి క్రీడలను దృష్టిలో ఉంచుకుని వారిని మరింత అభివృద్ధిలోకి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్‌రాజు, హెచ్ఎంఎం హైస్కూల్ కరస్పాండెంట్ కెఎం దేవసుందరం, పిఇటి ఉపాధ్యాయులు గుంటిమడుగు కళ్యాణవర్మ, పుల్లారావుతో పాటు సిహెచ్ రమేష్, ఎంపిటిసి బండారు మల్లి, కనకరాజు, సివి రమణ, డివి రమణ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిని విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతాం..

## - విద్యార్థుల ముఖాముఖిలో ఎమ్మెల్యే




రాయచోటి రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త: రాయచోటి విద్యా హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల అభివృద్ధిపైన విద్యార్థులతో జరిగిన ముఖాముఖిలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషాతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. తొలుత ఎమ్మెల్యేకి కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. విద్యార్థులకు 3వ తరగతి నుంచి డిగ్రీ వరకు బాలికలకు ఒకే చోట హైస్కూళ్లను అభివృద్ధి చేయడం జరిగిందని ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించిందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.హర్షలత పంకజ్, వైస్ ప్రిన్సిపల్ మునియా నాయక్, అధ్యాపకులు ప్రసాద్, ఎస్ఎండీ బాషా, గుర్రప్ప, జబీవుల్లా, ఇస్మాయిల్, మధుసూదన్‌రెడ్డి, శివమ్మ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 415 కలశాలతో బ్రహ్మంగారి విగ్రహానికి క్షీరాభిషేకం

బ్రహ్మంగారిమఠం, నవంబర్24 ప్రభాతవార్త : జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 415వ జయంతి మహోత్సవం సందర్భంగా రాత్రి 7.30 గంటలకు బ్రహ్మంగారి కళ్యాణానికి మహానంది ఈవో చంద్రశేఖర్‌రెడ్డి సతీసమేతంగా ప్రభుత్వం నుంచి పట్టు వస్త్రాలు బ్రహ్మంగారి కళ్యాణానికి తీసుకువచ్చారు. బ్రహ్మంగారి కళ్యాణం కమనీయంగా సాగిందని ఆలయ ఫిట్ పర్సన్ శంకర బాలాజీ తెలిపారు. పూజలో ఉంచిన 415 కలశాలను మహిళలు నెత్తిన ఎట్టుకుని బ్రహ్మంగారి మాఢ వీధులలో ర్యాలీగా తిరిగి ఆధ్యాత్మిక చింతనతో పార్కునందు బ్రహ్మంగారి విగ్రహమూర్తి వద్దకు చేరుకున్నారు. అనంతరం పూర్వపు మఠాధిపతి కుమారులైన వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంబొట్లయ్య స్వామి సతీసమేతంగా వచ్చి క్షీరాభిషేకాన్ని భక్తుల మధ్యలో కన్నుల పండువుగా చేయడంతో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. శనివారం బ్రహ్మంగారి మహా ప్రసాద వినియోగం ఉంటుందని భక్తులు మహా ప్రసాదాన్ని పొందాలని బక్తులకు , కందిమల్లాయ్యపల్లె పుర ప్రజలకు తెలియజేస్తున్నట్లు ఫిట్ పర్సన్ శంకర బాలాజీ తెలిపారు.





# అన్నమయ్య జిల్లాలో 1.17 కోట్లతో అంగన్వాడి నాడు నేడు పనులు

## నోడల్ ఆఫీసర్ నాగరాజు, సౌభాగ్యమ్మ

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త
రాష్ట్ర అధికార ప్రభుత్వం నాడు నేడు ద్వారా అన్నమయ్య జిల్లాకు 1.17 కోట్ల రూపాయలు అందజేస్తున్నట్లు డిస్ట్రిక్ నోడల్ ఆఫీసర్ నాగరాజు, సిడిపిఒ సౌభాగ్యమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని కోడూరు, ఓబులవారిపల్లె, పుల్లంపేట మండలాల్లో నాడు నేడు పనుల ద్వారా టాయిలెట్స్, తదితర పనుల ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాలను ఆధునీకరించాలని వారు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలనురూపురేఖలుమార్చిపూర్తిస్థాయిలోఆధునీకరి ంచనున్నట్లువారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పి రాజు, ఎసిడిపిఒ సరళాదేవి, సూపర్‌వైజర్‌లు అనసూయ, ప్రవల్లిక, యశోధ, గుణవతి, నిర్మలాదేవి, నిర్మల, మణెమ్మ, జయలక్షుమ్మ, జయనందిని, ఎ.సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా



మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త : ప్రజాసంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమంటూ ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని రేగంటివారిపల్లె సచివాలయ పరిధిలో సిటిఎం క్రాస్ రోడ్డు-2, సోమలగడ్డలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వం చేపడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల నవరత్నాల బుక్‌లెట్‌ను గడప గడపకు వెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను పరిష్కారం నిమిత్తం అక్కడిక్కడే అధికారులను ఆదేశించడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు మంజూరు కాని వారు ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బండపల్లి ఈశ్వరమ్మ, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ, నాయకులు బండపల్లి అక్కులప్ప, బండపల్లి వెంకటరమణ, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## 26 నుంచి డిసెంబరు 2 వరకు భారత్ సంకల్పయాత్ర



రామాపురం, నవంబరు 24, ప్రభాతవార్త: ఈనెల 26 నుంచి డిసెంబరు 2 వరకు 13 గ్రామ పంచాయతీలలో భారత సంకల్ప యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో హైదరవల్లి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంకల్ప యాత్ర గ్రామాల వారీగా ఇలా ఉన్నాయి. 26 నుంచి గువ్వలచెరువు కసిరెడ్డిగారిపల్లి, 27న గోపగుడిపల్లి, సరస్వతిపల్లి, 28న నల్లగుట్టపల్లి, సుద్దమల్ల, 29న కుమ్మరపల్లి, బండపల్లి, 30న చిట్లూరు, నీలకంఠరావుపేట, డిసెంబరు 1న హసనాపురం, చారపల్లి-2, కల్పనాయనచెరువు గ్రామ పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. యాత్రలో పంచాయతీ సెక్రటరీ సచివాలయ సిబ్బంది పాల్గొంటారన్నారు.

## దేవకీదేవి మృతి పట్ల సంతాపం తెలిపిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే



రామాపురం, నవంబరు 24, ప్రభాతవార్త: మండలంలోని సీనియర్ నాయకుడు, దివంగత ముఖ్యమంత్రివైఎస్.రాజశేఖర్‌రెడ్డికి వీర విధేయుడు గంగిరెడ్డి నారాయణ యాదవ్ సతీమణి దేవకీ దేవి(63),అనారోగ్యంతోగురువారంమృతి చెందారు. శుక్రవారం ఉదయం రామాపురంలో దేవకీ దేవి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడ్డివాడ మోహన్‌రెడ్డిలు సందర్శించి నివాళులు అర్పించారు. ఆమె మృతి పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మాజీ ఎంపీపీలుజనార్ధన్‌రెడ్డి, , సర్పంచ్ మునీర్‌బాషా, రాజారెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, సత్యా యాదవ్, డీలర్ ప్రసాద్, లక్ష్మీ నారాయణ, ఈఎస్ విజయ్‌కుమార్ తదితరులు నివాళులు అర్పించారు.

## విద్యాశాఖలో మార్పు మంచికే

కడప ఎడ్యుకేషన్, నవంబరు 24, ప్రభాతవార్త: విద్యాశాఖలో మార్పు మొదలైందని, మార్పు మంచికేనని ప్రతి ఒక్క ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేస్తున్నారని జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కడప నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీలో కడప మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో చాలా వరకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని మనబడి, నాడు-నేడు ద్వారా పాఠశాలలు సర్వాంగ సుందరంగా తయారయ్యాయని, డిజిటల్ విద్యా విధానానికి ప్రాధాన్యమిస్తూ ఐఎఫ్‌పి ప్యానల్స్, టీవీలను అందిస్తూ విద్యా విధానానికి నాంది పలికారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ పాఠశాలలో విద్యాభ్యాసం అభ్యసిస్తున్న విద్యార్థుల యొక్క పూర్తి బాధ్యతతో ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆదేశించారు. అనంతరం ఉప విద్యాశాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి, కడప మండల విద్యాశాఖాధికారులు పాలెం నారాయణ, ఇర్షాద్ అహ్మద్, ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగు బస్టాండును పరిశీలించిన ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు, నవంబరు 24, ప్రభాతవార్త: జమ్మలమడుగు డిపోను మొదటి సారి సందర్శించిన కడప జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావును డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్, అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు, గ్యారేజీ ఇన్‌ఛార్జి కంబగిరి స్వామిలు ఆయనకు స్వాగతం పలికారు. గ్యారేజీ శుభ్రత, పచ్చదనం, ఉద్యోగులకు ఆకర్షణీయంగా మరియు ఆలోచించే విధంగా ఉన్న పెయింట్లను చూసి గ్యారేజీ ఉద్యోగి, పెయింటర్ విజయ్‌ని, ఇన్‌ఛార్జి కంబగిరిస్వామిని, అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజును ప్రశంసా పత్రం అందజేసి అభినందించారు.

## కలికిరిలో ఘనంగా ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి వేడుకలు

కలికిరి, నవంబరు 24, ప్రభాతవార్త: మండలంలోని ధరణి హోటల్ ఎదురుగా శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు అయిన



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 217వ జయంతి వేడుకలు రెడ్డి రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులుఆదినారాయణరెడ్డి, శేషకుమార్‌రెడ్డి, నాయకులు కె.సహదేవరెడ్డి, చింతపర్తి శేషాద్రిరెడ్డి, చంద్రారెడ్డి, కె.రెడ్డప్పరెడ్డి, నారాయణరెడ్డి, రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు న్యాయవాది రాంప్రసాద్‌రెడ్డి, తాతిరెడ్డి వెంకట నారాయణరెడ్డి, వెంకట

## టిడిపి నాయకులపై కక్షతోనే అక్రమ కేసులు

### పార్లమెంటరీ నాయకులు ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ నాయకులపై రాజకీయ కక్షసాధింపుతోనే అక్రమ కేసులు బనాయిస్తున్నారని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు.మంగళగిరి నియోజకవర్గంలో 2022లో ఓ అమ్మాయిని హత్యాచారం చేసిన సంఘటనలో మదనపల్లె మార్కెట్ కమిటీ ముందు నిరసన కార్యక్రమం చేశారని వన్‌టౌన్ పోలీసులు టిడిపి కార్యకర్తలపై అక్రమంగా తప్పుడు కేసులు పెట్టి చార్జిషీట్ వేసినందున శుక్రవారం కోర్టుకు హాజరు కావడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గొప్పగా పథకలు అమలు చేస్తున్నామని ప్రగల్బాలు చెబుతున్నారే తప్పా సామాన్యునికి న్యాయం జరగడం లేదన్నారు. మంగళగిరిలో హత్యాచారం జరిగిన అమ్మాయి న్యాయం చేసి దోషులను దిశా చట్టం కింద శిక్షించాలని నిరసన వ్యక్త చేసినందుకు తమపై కేసులు పెట్టడం ఎంత దారుణమని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు వ్యక్తం చేసే హక్కుకూడా తమకు లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మెన్ భవానిప్రసాద్, మాజీ కౌన్సిలర్లు నీలకంఠ, పులి మహాలక్ష్మి, యశ్వీరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


## విద్యార్థినిపై అసభ్యప్రవర్తనకు టీచర్ సస్పెండ్

### దిశా కేసు నమోదు చేయాలి : సిపిఎం డిమాండ్

మదనపల్లెక్రైం, నవంబర్ 24 ప్రభాతవార్త :
మదనపల్లె జడ్పిహైస్కూల్‌లో విద్యార్థినితో అసభ్యకరంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడు గోపినాథ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు డిఈఓ శ్రీరామ్ పురుషోత్తం స్పష్టం చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థినితో విచారణ నిర్వహించారు. ఈ విచారణలో గోపినాథ్‌పై అభియోగాలు నిర్ధారణ కావడంతో టీచర్‌ను సస్పెండ్ చేసి శాఖపరమైన చర్యలు తీసుకొంటున్నట్లు తెలిపారు. పిఈటి టీచర్ గోపినాథ్‌పై దిశ చట్టం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.

## తెట్టు, ఎర్రబల్లి గ్రామాల్లో భారత సంకల్పయాత్ర కార్యక్రమం

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త :



మండలంలోని తెట్టు, ఎర్రబల్లి గ్రామాల్లో శుక్రవారం భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సంకల్పయాత్ర ప్రచార వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వ గురించి ప్రజలకు వివరించారు. ఈ వాహనానికి గ్రామస్థులు, అధికారులు స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుతున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు హెల్త్‌క్యాంపులు, భారత్ వాలంటీర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ధనలక్ష్మి, డిప్యూటి డిఎంహెచ్ఓ లక్ష్మి, ఏడి దీక్ష కుమారి, ఎంపిడిఓ దిలీప్‌కుమార్, ఎంపిపి దస్తగిరిసాబ్, జడ్పిటిసి బైసాని జ్యోతి. చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లు నాగరత్న ఈశ్వర్, తెట్టు మనోహర్‌రెడ్డి, గ్రామ సెక్రటరీ శేషగిరికుమార్, నవాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## చర్మవ్యాధుల పట్ల విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలి

కురబలకోట, నవంబర్ 24 ప్రభాతవార్త :



చర్మవ్యాధుల పట్ల విద్యార్థినులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మహిళా వైద్య నిపుణులు ప్రతిభ అన్నారు. శుక్రవారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మహిళలకు చర్మవ్యాధులపైతీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు రుతుక్రమం, ఒత్తిడి, కాలుష్యం, చిరు ఆహార అలవాట్లు, జన్యుపరమైన కారణాల వల్ల అనేక చర్మ సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ చర్మవ్యాధులతో భాదపడే సాధారణ పద్దతులను కొంతవరకు ఉపశమనం పొందవచ్చునన్నారు. వీరు నీటిని ముఖ్యంగా తీసుకోవాలన్నారు. తాజా కూరగాయలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ గీతాదేవి, సీనియర్‌మేనేజర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ములకలచెరువులో మోస్తాదు వర్షం

ములకలచెరువు, నవంబర్ 24 ప్రభాతవార్త :



ములకలచెరువు మండల వ్యాప్తంగా గత మూడురోజులుగా వర్షం కురుస్తూనే ఉంది. రేయింబవళ్ళు విడవకుండా వర్షం పడుతుండడంతో ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడింది. మండలంలో ఓ మోస్తదు నుంచి భారీ వర్షం కురిసింది. పాఠశాల, కళాశాలలకు వెళ్ళే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ప్రజలు రోడ్డుపైకి రాకపోవడంతో రోడ్డు నిర్మానుష్యంగా మారాయి. ప్రస్తుతం పడుతున్న వర్షాలతో పంటల సాగుకు మంచి సానుకూలత కలుగుతోంది. వర్షందాటికి రైతులు పంట పొలాల్లోకి వెళ్ళనీవ్వకుండా కురవడంతో టమోటా రైతులు పొలాల మీద వదిలివేశారు.

## కమ్మవారిపల్లెలో వైనీడ్ ఏపి జగనన్న కార్యక్రమం

రామసముద్రం, నవంబర్ 24 ప్రభాతవార్త :
రామసముద్రం మండలం కమ్మవారిపల్లె, ఎలకపల్లె పంచాయితీల్లో శుక్రవారంవైనాట్ 175 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాట్లాడుతూ మీ ఇంటికి సంక్షేమ పథకాలు అంది ఉంటే జగనన్నను మీ ఆశీస్సులు జగనన్నకు కావాలన్నారు. అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జెండావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, వెంకటమరణ, చంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి బిసిలే పట్టుకొమ్మలు

### రౌండ్‌టేబుల్ సమావేశంలో జిల్లా నాయకులు వెల్లడి



మదనపల్లె, నవంబర్ 24 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీకి ఆవిర్భావం నుంచి బిసిలే పట్టుకొమ్మలాంటివారని జిల్లా స్థాయిలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో నాయకులు వెల్లడించారు. శుక్రవారం పట్టణంలోని ఎన్‌వీఆర్ కళ్యాణ మండపంలో జిల్లాస్థాయి కులసంఘాలు, ప్రజాసంఘాలు అఖిలపక్షాలతో కలసి బిసిలకు ప్రభుత్వం చేస్తున్న నమ్మకద్రోహంపై ఐక్యపోరాటంలో భాగంగా టిడిపి, జనసేన నాయకులు రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, బిసి పార్లమెంటరీ టిడిపి అధ్యక్షులు సురేంద్రయాదవ్, తంబళ్ళపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్‌ల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వీరితో పాటు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేలు దొమ్మలపాటి రమేష్, షాజహాన్‌బాషా, కదిరి మాజీ ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్, జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి, రాయచోటి రమేష్‌రెడ్డి, అజ్వర్వర్ చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బిసిలకు పెద్దపీట వేస్తే వైకాపా ప్రభుత్వం అనగదొక్కడమే కాక బిసిలను చంపేడమే పనిగా పెట్టుకొందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 72మంది బిసిలు హ్యతలకు గురయ్యారన్నారు. బిసిలకు కార్పోరేషన్ పేరుతో ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. బిసిలకు జరుగుతున్న నమ్మకద్రోహంపై బిసిలంతా ఐక్యమై వచ్చే ఎన్నికల్లో జనసేన, టిడిపిలచే పోటీచేస్తున్న ఉమ్మడి అభ్యర్థులను గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించాలన్నారు. టిడిపి అధికారంలోకి వస్తేనే బిసిలకు అన్నివిధాల సముచిత న్యాయం జరుగుతుందన్నారు. వైకాపా ప్రభుత్వాన్ని అంగ్లేయుల తరహాలో తరిమికొట్టాలన్నారు. బిసిల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వానికి రోజులు దగ్గరపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపిలకు చెందిన పర్వీన్‌తాజ్, జంగాల శివరామ్, మోడెం సిద్దప్ప, రాటకొండ మధుబాబు, పులి శ్రీనివాసులు, దొరస్వామినాయుడు, గుత్తికొండ త్యాగరాజు, వైజి.సురేంద్ర అధిక సంఖ్యలో బిసి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రథమ భారత స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ



వేంపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త : సిపాయిల తిరుగుబాటుకు 10ఏళ్ల ముందే ఆంగ్లేయుల దుష్టపాలనపై తిరుగుబాటు చేసి వీరమరణం పొందిన ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి కొనియాడారు. శుక్రవారం నరసింహారెడ్డి 217వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ నరసింహారెడ్డి పోరాటపటిమ, వీరత్వం ప్రతి తెలుగువాడికి, భారతీయుడికి స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజాస్వామ్య పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుష్టపాలనపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమన్వయకమిటి సభ్యులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బాలం సుబ్బరాయుడు, బద్రి, వినయ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు



వేంపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త : ఎటువంటి సిఫార్సులు లేకుండా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైకాపా మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, జేసీఎస్ కన్వీనరు శ్రీనివాసులు, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు పేర్కొన్నారు. శుక్రవారం ముతుకూరులో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఆయా పథకాలతో లబ్ధిదారుల వివరాలకు సంబంధించిన బోర్డును వారు ఆవిష్కరించారు. అలాగే ప్రతి గడపకు వెళ్లి ప్రస్తుత ప్రభుత్వ పాలన, గత ప్రభుత్వాల పాలనకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి సోమశేఖర్‌రెడ్డి, ఏపీ హజ్ కమిటి డైరెక్టరు మునీర్, సర్పంచి గంగాదేవి, ఎంపీటీసీ చంద్ర ఓబుళరెడ్డి, సచివాలయ కన్వీనర్లు గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, గంగులయ్య, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు మస్తాన్‌రెడ్డి, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప అంబుళంపూజా మహోత్సవం



పులివెందుల రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త : పులివెందుల మండల పరిధిలోని నల్లగొండువారిపల్లెలో శుక్రవారం అయ్యప్పస్వామి అంబులపూజ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా న్విహించగా అయ్యప్పస్వామి లడ్డూ ప్రసాదాన్ని రూ.32వేలకు వేలంలో తేర్నాంపల్లెకు చెందిన అమర్‌నాథ్‌రెడ్డి అనే భక్తుడు కైవసం చేసుకున్నారుఈ సందర్భంగా హాజరైన భక్తజనానికి అయ్యప్పస్వాములకు అన్నదాన క్యాక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా అయ్యప్పకు నైవేద్యంగా సమర్పించిన లడ్డూను వేలం నిర్వహించగా రూ.5వేలతో మొదలై రెండు వేల రూపాయలకు అమర్‌నాథ్‌రెడ్డిసొంతంచేసుకున్నారు.ఈ సందర్భంగా గురుస్వాములు ఆయనకు ఆశీర్వచనాలు అందించారు.

## విద్యార్థులు చదవడం, రాయడం నేర్చుకునేలా కృషి చేయాలి



వేంపల్లె, నవంబర్ 24, ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి కనీస అభ్యసన సామర్థ్యాలైన చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం వంటి వాటిని సాధించేందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎంఈవో జాఫర్ సాధిక్ అన్నారు. ఎల్‌ఐపి కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఇందులో భాగంగా నాలుగురోజులుగా తెలుగు, ఇంగ్లీష్, గణితము, సైన్స్, సోషియల్ వంటి సబ్జెక్టులలో ఆర్పీలు శిక్షన ఇస్తున్నట్లు తెలిపారు. కోర్సు డైరెక్టరు శివమునెమ్మ, హెచ్ఎం నారాయణమ్మ, ఎంఈవోలు స్టాలిన్, డీఆర్పీ చెరుకూరి శ్రీనివాసులు, ఉర్దూ హైస్కూల్ హెచ్ఎం ప్రసాద్, ఆర్పీలు బాబు, రామచంద్ర, నారాయణ, సుహాసిని, వనజ, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు



చిట్వేలి, నవంబరు 24 ప్రభాతవార్త
కార్తీకమాసం శుక్రవారం విశేషం సందర్భంగా పాత చిట్వేలి గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామిసమేతశ్రీ భద్రకాళి అమ్మవారికి ఆలయ అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం, కుంకుమార్చన, దూపదీప నైవేద్యాలను సమర్పించారు. చిలక ద్వాదశి సందర్భంగా తులసి పూజ చేపట్టారు. సంధ్యా సమయాన కార్తీక దీపాలను వెలిగించారు. పెద్దఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు. ఆలయ పెద్దలు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

## డోర్‌డెలివరీ మాసోత్సవాలలో ర్యాలీ

పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః స్థానిక డిపో మేనేజరు బండ్లకుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం డోర్‌డెలివరీ మాసోత్సవాల్లో భాగంగా పీలేరు డిపో ఉద్యోగులుతో డోర్ డెలివరీ ప్రచార నిమిత్తం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా డీఎం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి డోర్ డెలివరీ గురించి తమ బంధువులకు తెలిసిన వారందరికి తెలిపి డోర్‌డెలివరి బుకింగ్‌చేసి కార్గో అభివద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో పీలేరు డిపో సిబ్బంది, సూపర్‌వైజర్లు మరియు గ్యారేజీ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారన్నారు.



## అభివృద్దే జగన్ లక్ష్యం


### -అందుకే మళ్లీ సిఎంగా రావాలి

అభివృద్దే జగన్‌ప్రధాన లక్ష్యం అందుకే మళ్లీ సిఎంగా రావాలని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు.మండలంలోని టి,సంద్రపల్లె సచివాలయ ప్రాంగణంలో శుక్రవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ మళ్లీ ఎందుకు సిఎంగా రాలాలి అనే అంశంపై ప్రజలకు వివరించారు.ప్రతి గ్రామం లోని ప్రజలు అభివృద్ధి పదంలో నడుస్తున్నారు.అటువంటి అవకాశాన్ని కల్పించిన జగన్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిమీద ఉందన్నారు.కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉత్తమసేవలందించాలన్నారు.అదే విదంగా పలు రకాలైన అభివృద్ధి పనుల విషయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ షేక్‌హసీనా,సచివాలయాల కన్వీనర్ పుల్లయ్య, బ్రాహ్మణపల్లె సింగల్ విండో అధ్యక్షులు వేణుగోపాల్‌రెడ్డి,ఎస్‌రామాపురం సర్పంచు రాధాకృష్ణారెడ్డి,మండల కన్వీనర్ అన్నా మల్లికార్జునరెడ్డి,ఆ పార్టీ ప్రధాన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు లబ్దిదారులకు భూపంపిణీ

### - హాజరుకానున్న ప్రభుత్వ విప్ శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు, నవంబర్ 24(ప్రభాతవార్త):
మండలంలోని పలు గ్రామాల ప్రజలకు చెందిన సుమారు 800 మందికి అసైన్డ్, ఇనామ్, నిషేధిత భూముల పట్టాలను శనివారం స్థానిక మండల



కేంద్రంలోని ఎస్‌కే ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కార్యక్రమంలో పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార దైవాదీనం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అసైన్డ్ భూములు సాగు చేస్తున్న వీరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు డీకేటీ పట్టాలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పట్టాలు ఇచ్చి హక్కు కల్పించనున్నట్లు తహసీల్దార్ వెల్లడించారు.

## రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే

రాజుపాళెం,నవంబరు24,ప్రభాతవార్త.
రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమపథకాలు మన ముఖ్యమంత్రి జగనన్నతోనే సాధ్యమని మండల ఉపాధ్యక్షులువెలవలినారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని అర్కటవేముల గ్రామంలో శుక్రవారం జగనన్నే మానమ్మకం అనే కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ప్రధానంగా పార్టి వైసిపి జెండానుమండలఉపాధ్యక్షులువెలవలి నారాయణ రెడ్డి,కూనపులి సుబ్బరత్నమ్మ,పార్టి కన్వీనర్ రాజా రాంరెడ్డి,ఎంపిటిసి సభ్యుడు శివనాగిరెడ్డి వైసిపి నాయకుడు సిద్దిరమణారెడ్డి ఇతర వైసిపినాయకులు ఆవిష్కరించారుజగనన్న ముందుచూపుతో రాష్ట్రంలో సంక్షేమంనకు కొదవేలేదని అన్నారు.

## అంగన్‌వాడీ సహాయకురాల్ల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలి

గోపవరం,నవంబర్ 24 ప్రభాతవార్త;
అంగన్‌వాడీ సహాయకురాల్ల నియామకానికి దరఖాస్తులు చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి తెలిపారు.స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడుతూ జిల్లా సర్వోన్నతాధికారి ఆదేశాల మేరకూ ఈ నియామకాల కార్యక్రమాన్ని చేపట్టామన్నారు.మండలంలోని లక్కవారి పల్లెకుఎడబ్ల్యూహెచ్ఓసికి,ఎస్ రామాపురం ఏడబ్ల్యూహెచ్ ఎస్‌సికి,బద్వేలు మండలంలోని పుట్టాయిపల్లెకుబిసి,అట్లూరు బిసిబికి కేటాయించడం జరిగిందన్నారు.పూర్తి వివరాలకు బద్వేలులోని ఐసిడిఎస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.ఈ దరఖాస్తు చేసుకొనేందుకు ఈ నెల 30 చివరి తేదిగా నిర్ణయించడమైం దన్నారు. నిభందనలను ప్రతి అభ్యర్ధి పాటించాలన్నారు.

## వృద్ధుడిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు - విరిగిన కాలు

చిన్నమండెం, నవంబర్ 24(ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో పెద్దమండెం రోడ్డు మార్గంలో శుక్రవారం ఉదయం రెడ్డివారిపల్లెకు చెందిన కాటమయ్యను ఏపీ29జడ్ 5351 నెంబర్ గల పెద్దమండెం-రాయచోటి బస్సు ఢీకొంది. ఈ సంఘటనలో వృద్ధుడికి కాలు పూర్తిగా నుజ్జు నుజ్జయింది. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.

## మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

చిన్నమండెం, నవంబర్ 24(ప్రభాతవార్త):
డిసెంబర్ 2వ తేదీన రాయచోటిలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జరగబోయే మెగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ దివ్య ఒక ప్రకటనలో కోరారు. వందకు పైగా కంపెనీలు 10 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు గల ఈ జాబ్‌మేళాను మండల పరిధిలోనినిరుద్యోగయువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు7799587687,9177143181, 889 7776 368నెంబర్లనుసంప్రదించాలనిఎంపీడీఓ కోరారు.

## అయోధ్య శ్రీరాముని అక్షింతలు శోభాయాత్ర

రామసముద్రం, నవంబర్ 24 ప్రభాతవార్త :
మండల కేంద్రంలో వెలసిన శ్రీ కోదండరామస్వామి ఆలయంలోకి శుక్రవారం ఆయోధ్య నుంచి శ్రీరాముని అక్షింతలు వచ్చాయి. అర్చకులు అనీల్‌స్వామి ఈ అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అక్షింతలను చెక్‌పోస్టునుంచి దిగువపేటలో ఉన్న చంద్రశేఖర్‌స్వామి ఆయలానికి కోలాటాలు, భజనలు చేసుకొంటూ తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వెంకటరమణ, ఉపాధ్యాయులు మల్లికార్జున, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంటపల్లెలో రామకోటి మహోత్సవం..

కలికిరి, నవంబరు 24, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ పాత దళితవాడలో గురువారం, శుక్రవారాలు గ్రామంలో ఇటీవల కొత్తగా నిర్మించిన అభయాంజనేయస్వామి ఆలయంలో రామకోటి మహోత్సవ కార్యక్రమం గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగళ్లకు చెందిన రమణ బృందం పాల్గొని రామకోటికి సంబంధించిన పాటలు ఆలపించారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో కళాకారులు పాల్గొని కోలాటం, చెక్క భజనలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలోమర్రికుంటపల్లెసర్పంచ్ ఎ.రెడ్డిరామ్, రామకోటి నిర్వాహకులు పాల్గొన్నారు.




ఆర్.ఓ.సి.నెం.1394/E1/2020 తేది : 23.11.2023

**మదనపల్లె పురపాలక సంఘము**

**ఈ-ప్రొక్యూర్‌మెంటు Short టెండరు నోటీసు**

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నెం. | Funds | Tender ID Nos | పనుల సంఖ్య | పనుల అంచనాల మొత్తము (ECV) |
|---|---|---|---|---|
| 1 | Gen. funds | 690288, 690369 | 2 | 3.90 లక్షలు |
| 2 | Pedandariki illu | 690346,690355, 690365, 690369 | 4 | 33.52 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurement market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 23.11.2023 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 27.11.2023 & 08.12.2023 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 27.11.2023 & 08.12.2023 : 11.15 AM
**షరతులు** : ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
పురపాలక సంఘము

## అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

బద్వేలు , నవంబర్24 ప్రభాతవార్త : బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ సహాయకురాళ్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత ప్రాజెక్టు అధికారిణి శ్రీవల్లి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిబద్వేలు మండలం పుట్టాయ బీసీ కాలనీలో బీసీ–ఎ వారు, గోపవరం మండలం లక్క వారిపల్లెలో ఓసీ వారు , అదే మండలంఎస్.రామాపురం గ్రామంలో ఎస్‌సీ వారు, అట్లూరు మండలం, అట్లూరు గ్రామంలోని పోస్టుకు బీసీ బీ కేడర్‌కు చెందిన వారు ఈ నెల 30వ తేదిలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిసెంబర్ 8వ తేదిన జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను నిర్ణయించడం జరుగుతుందన్నారు. కావున అర్హులైన అభ్యర్థులందరూ ఆయా మండలాలలోని పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే జగన్ కావాలి



జమ్మలమడుగు, నవంబరు 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మరో మారు సీఎంనుచేసుకోవాల్సి నఅవసరంఉందని జమ్మలమడుగు నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు 17, 18 వార్డు సచివాలయాల పరిధిలో వై ఏపీ నీడ్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, వైస్ ఛైర్మన్ సింగరయ్య, కౌన్సిలర్లు బేపారి నూరున్నిసా, గౌరీనాథ్, కోఆప్షన్ సభ్యులు ఫయాజ్ బాషా, వేణు యాదవ్, వైసీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## సుగుమంచిపల్లెలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం



జమ్మలమడుగు, నవంబరు 24, ప్రభాతవార్త: జమ్మలమడుగు రూరల్ పరిధిలోని సుగుమంచిపల్లె గ్రామ సచివాలయంలో ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏపీకి జగనే ఎందుకు కావాలంటే క ఆర్యక్రమాన్ని ఎంపీపీ గుద్దేటి హరిత, జేసీఎస్ రూరల్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ అనంతరం పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, బీసీ నాయకులు ఆంజనేయులు, సచివాలయ జేసీఎస్ కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రుషికేశవరెడ్డి, జడ్పీటీసీ అశ్వినీ, ఓబులరెడ్డి, బిర్లా శశికళ, వెంకట రాముడు, సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు,స్థానికప్రజలు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల ఆంజనేయస్వాముల ఉత్సవ విగ్రహాలకు రూ.52వేలు విరాళం



లక్కిరెడ్డిపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త: లక్కిరెడ్డిపల్లె మండలం ఒదిన్నెపాడు గ్రామం వడ్డేపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయానికి సీతా రామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు దిన్నెపాటి హరినాథ్‌రెడ్డి రూ.52వేలు నగదు లక్కిరెడ్డిపల్లె మాజీ శాసనసభ్యుడు గడికోట మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకుశుక్రవారంఅందజేశారు.ఈకార్యక్రమంలోఎంపీటీసీ సుబ్బరాయుడు, గజేంద్రరెడ్డి, సుబ్బరాయుడు, రామాంజనేయులు,ఎం.వెంకటరమణ, ఆర్.నారాయణ, సుబ్బరాయుడు, మదన తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మేఘ వైద్య శిబిరం..



కడప కార్పొరేషన్, నవంబరు 24, ప్రభాతవార్త: అనిమల్స్ విండ్ పవర్ ప్రైవేటు లిమిటెడ్ (గ్రీన్‌కో) ఆధ్వర్యంలో శుక్రవారం మేఘ వైద్య శిబిరం నిర్వహించారు. పేదలకు ఉచిత చికిత్స నిర్వహించారు. వైద్య పరీక్షలు చేశారు. అనంతరం వారికి కావాల్సిన మందులు కూడా ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా గ్రీన్‌కో ప్రతినిధులు మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మేనేజర్లు, హిందూకుమార్, రామేశ్వరం, హెచ్‌ఆర్ మేనేజర్ అబ్దుల్, సుధీర్, ఎస్‌ఓ గురు భాస్కర్, డాక్టర్లు చైతన్య, క్రిస్టోఫర్, వేణు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉండి ఆదుకుంటా.. అధైర్యపడకండి..
### - టీడీపీ ప్రధాన కార్యదర్శి కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరి, నవంబరు 24, ప్రభాతవార్త: ప్రతి ఒక్కరికి అండగా ఉండి తమ సమస్యలను పరిష్కరిస్తా అధైర్యపడకండని పీలేరు టీడీపీ ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ముస్లిం సోదరులకు భరోసా ఇచ్చారు. శుక్రవారం మర్రికుంటపల్లె పంచాయతీ కొత్తగజ్జలవాండ్లపల్లెలో ముస్లిం సోదరులతో కిశోర్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగజ్జలవాండ్లపల్లెను అభివృద్ధి చేసిన ఘనత నల్లారి కుటుంబానికే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ అధ్యక్షులు నిజాముద్దీన్, రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి సర్పంచ్ ఆర్.ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మోదీన్‌ఖాన్, టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



దువ్వూరు, నవంబరు 24, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అన్నారు. శుక్రవవారం మండలంలోని ఎడమడక గ్రామ సచివాలయం పరిధిలో ఏపీకి మళ్లీ జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. వాలంటీర్లతో ప్రభుత్వం అమలు చేసే పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామంలో సుమారు రూ.20కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. అలాగే వైకాపా జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులందరూ గ్రామంలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు శ్రీకాంత్, ఓబుల్‌రెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## కోసువారిపల్లెలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ




తంబళ్లపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లె పంచాయతీలో మాజీ ఎమ్మెల్యే లక్ష్మీ దేవమ్మ శుక్రవారం పర్యటించారు. పంచాయతీలోని కొప్పలవారిపల్లెలోని తెదేపా కార్యకర్త శివరాం నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మను శివరాంతో పాటు లక్ష్మీదేవమ్మ అభిమానులు ఆమెను ఘనంగా సత్కరించారు. ఆమె అభిమానులతో మాట్లాడుతూ గతంలో మా కుటుంబంపై చూపిస్తున్న ఆధరాభిమానాలను మరిచిపోలేదని కొనియాడారు. తొలుత తన కోసం వచ్చిన కార్యకర్తలను పేరు పేరునా ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారాలు అడగడంతో కార్యకర్తల ఆనందానికి అవధులు లేవు. ఆమె వెంట మాజీ ఎంపీపీ నాగరత్న, రెడ్డప్ప, మాజీ ఎంపీటీసీ, కోటకొండ రెడ్డప్ప, కేశవరెడ్డి, వెంకట రమణారెడ్డి, దాదాం వడ్డిపల్లి ఒరెడ్డప్ప, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎద్దులవారిపల్లె గ్రామసభలో అభివృద్ధి ఫలాల జపం..

తంబళ్లపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త: తంబళ్లపల్లె మండలం ఎద్దులవారిపల్లె ఆంధ్రకు సీఎంగా జగన్ ఎందుకు కావాలనే కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు మాకు ఎక్కడా లేని అభివృద్ధి జరిగిందని జపం చేశారు. ఎద్దులవారిపల్లి సచివాలయంలో ఎర్రసానిపల్లి, పంచాలమర్రి పంచాయతీలలో జరిగిన అభివృద్ధి ఫలాల బోర్డును ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, ఎంపీటీసీ కరీముల్లా, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర ప్రారంభించారు. ఏవో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మూడు పంచాయతీలలో జరిగిన అభివృద్ధి పనులను ప్రతి గడపకు చేర్చాల్సిన బాధ్యత పంచాయతీ సిబ్బంది, వాలంటీర్లు తీసుకోవాల్సిన సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, ఎల్‌ఐసీ రమణారెడ్డి, ఏపీవో అంజనప్ప, అధికారులు, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## భయం.. భయం ఎన్నికల కోడ్ వస్తోందని కాంట్రాక్టు ఉద్యోగుల భయం
### - చట్టం చేశారు.. అమలు చేయడం మరిచారు
### - ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్రష కన్వీనర్



రాయచోటి, నవంబరు 24, ప్రభాతవార్త: ఏపీలో కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబరు 114ను అక్టోబరు 21వ తేదీన విడుదల చేసినప్పటికీ కార్యాచరణ మార్గదర్శకాలు నేటికీ జారీ చేయకుండా ప్రభుత్వం సాగదీత వైఖరిని చూశాక 2024 ఎన్నికల కోడ్ వచ్చే వరకు కొనసాగిస్తారేమో అనే అనుమానంతో భయం భయంగా కాంట్రాక్టు ఉద్యోగులు దిగులు చెందుతున్నారని ఏపీ డీఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2014 జూన్ 2 నాటికి ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడానికి శాసనసభ, శాసన మండలి సభ్యులు చట్టం ప్రవేశపెట్టి ఆమోదించి గవర్నర్‌తో 20 అక్టోబరు 2023న ఆమోదం పొందిన విషయం గుర్తు చేశారు. 20 సంవత్సరాల పాటు చేసిన సర్వీసును పరిగణలోకి తీసుకోకుండా కనీసం ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసే అంశంపై మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించిన 10.7.2019 తేదీ కూడా కాకకుండా ఏరోజున రెగ్యులరైజేషన్ ఉత్తర్వులు ఇస్తారో ఆ తేదీ నుంచి సర్వీసు పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని జీవో నందు పెట్టడం బాధాకరమైన విషయమని ఆయన తెలిపారు. చట్టం చేసిన ప్రభుత్వం అమలు చేయడం మరిచారని ఆయన విచారం వ్యక్తం చేశారు. రెగ్యులర్ చేసే ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కాకులారంపల్లె పంచాయతీలో బాబుషూరిటీ
### - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం



పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః మండలంలోని కాకులారంపల్లె పంచాయతీ పెద్దగాండ్లపల్లెలో బాబుషూరిటీ– భవిష్యత్తుకు గ్యారంటీతో అన్ని వర్గాలకు అభివద్ధి జరుగుతుందని తెదేపా మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి శుక్రవారం మండలంలోని పెద్దగాండ్లపల్లెలో తెదేపా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూతెదేపా మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. మళ్లీ చంద్రన్న వస్తేనే రాష్టం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, చిన్న రెడ్డెప్పరెడ్డి, మహేష్‌రెడ్డి, రాజేష్, సోము, పాల మల్లి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫోటోరైటప్ః ఒకటో వార్తకు ఒకటో ఫోటో

## ఖాదర్‌ఖాన్ మతికి సంతాపం తెలిపిన నల్లారి



పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః పట్టణానికి చెందిన తెదేపా నాయకులు ఖాదర్‌ఖాన్(80) శుక్రవారం మతిచెందిన విషయం తెలుసుకుని తెదేపా నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిపట్టణంలోని ఆర్టీసీ నల్లగుట్టలో నివాసం ఉన్న తెదేపా కార్యకర్త ఖాదర్‌బాషా మామ యల్లమంద ఖాదర్‌ఖాన్ మతదేహానికి నివాళులుఅర్పించారు.అనంతరంవారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఖాదర్‌బాషా కువైట్‌లో ఉండడంతో కిషోర్‌కుమార్‌ఎడ్డి చరవాణి ద్వారా పరామర్శించారు. అనంతరం మీకు మీకుటుంబ సభ్యులకు తెదేపా అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి బాబురెడ్డి, మాజీ జడ్పీటీసీ మల్లెల రెడ్డిబాషా, మండల అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, కొత్తపల్లె శ్రీనాధరెడ్డి పోలిశెట్టి సురేంద్ర, షౌకత్, చాను, చెన్నారెడ్డికాలనీ హరి, ఫైరోజ్, రమాదేవి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉద్యోగుల అభినందన సభ



పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః స్థానిక డిపో గ్యారేజీ నందు డీఎం బండ్లకుమార్ అధ్యక్షతన ఆదర్శ ఉద్యోగుల అబినందన సభ నిర్వహించి మాట్లాడుతూ అక్టోబరు 2023 నెలలో అత్యధిక ఇంధన పొదుపు సాధించిన బీఆర్‌సీ నాయక్ 107 లీటర్లు డీజిల్ పొదుపు చేసి ప్రథమ బహుమతిగా రూ.500లు నగదు, ఎర్రయ్య ద్వితీయ స్థానంలో ఇంధన పొదుపు సాధించి రూ.300 నగదు బహుమతి సాధించారని అభినందించారు. . అనంతరం డ్రైవర్లుకు డిపో మేనేజరు నగదు బహుమతి అందజేసి అభినందించారు. డిపోలో ప్రతి డ్రైవరు సోదరులు ఇందన పొదుపులో మెలుకువలను అవగాహన చేసుకుని ఇంధన పొదుపు సాధించి ఇంధనంపై వెచ్చిస్తున్న ఖర్చును తగ్గించి డిపో అభివద్ధికి సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్యారేజీ ఇన్‌చార్జి హరినాధరెడ్డి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్‌పెక్టర్ ఆనంద్, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా ఉయ్యాలవాడ జయంతి

బ్రిటీస్ సైన్యాన్ని ఉరకలెత్తించిన ఉయ్యాలవాడ



పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః కలికిరి శక్తివంతమైన బ్రిటీష్ సామ్రాజ్యాన్ని ఎదురించి పోరాడి సమరశంఖం పూరించి తెలుగు వారి పౌరుషాన్ని రుచి చూపించిన రేనాటి సూర్యుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి సత్యనారాయణరెడ్డి కొనియాడారు. కలికిరి పట్టణంలోని ధరణీ హోటల్ ఆవరణలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 217వ జయంతి సందర్భంగా ఆయనకు రెడ్డి ంన్క్షేమ సంఘం నాయకులు, అభిమానులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో రెడ్డి సంఘం ఉపాధ్యక్షులు రాంప్రసాద్‌రెడ్డి, రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి, శేష్‌కుమార్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, చంద్రారెడ్డి, వెంకటరమనారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, నిజాముద్దీన్ , తాతిరెడ్డి జయరాంరెడ్డి , శ్రీనివాసులురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జనార్ధనరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజారెడ్డి, అమరనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కాపాడుకోలేని తహాశీల్దారుని వెంటనే సస్పెండ్ చేయాలిటీఎల్ వెంకటేష్



కేవి.పల్లె,నవంబరు 24 ప్రభాతవార్తః మండలంలోని ప్రభుత్వ భూమిని ప్రయివేటుపరం చేస్తున్న పట్టించుకోని కేవి.పల్లె మండల తహాశీల్దారును సస్పెండ్ చేయాలని సీపీఐనియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ డిమాండు చేశారు. మండలంలోని ప్రభుత్వ అధీనంలో ఉన్నటువంటి కొండ భూమి, చెరువు భూమి, సంబంధించిన భూములు ప్రయివేటు వ్యక్తులు ప్లాట్లు వేస్తూ అమ్ముకుంటున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తహాశీల్దారును వెంటనే సస్పెండ్ చేయాలని టీఎల్ వెంకటేష్ డిమాండు చేశారు.

## బేస్లైన్ టెస్ట్ ఆధారంగా బోదనభ్యసన సాగాలి
### హెచ్‌ఎంల సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డెప్పరెడ్డి



పీలేరు, నవంబరు 24 ప్రభాతవార్తః స్థానిక వాల్మీకిపురం మండల పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న లర్నింగ్ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రామ్‌లో భాగంగా సైన్సు ఉపాధ్యాయుల రెండవ రోజు శిక్షణ కార్యక్రమాన్ని హెచ్‌ఎంల సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డెప్పరెడ్డి పర్యవేక్షించారు. సైన్సు బోధనలో ఆధునిక మెలుకువలు 21 శతాబ్ద నైపుణ్యాల అభివద్ధి బోదనాభ్యసనలో ఉన్న లోటుపాట్లును పూరించటానికి ఈశిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల 2వ ఎంఈఓ వెంకటలక్ష్మి, హెచ్‌ఎం సావిత్రి, రీసోర్సు టీచర్సు నాగేశ్వర, అరవిందరెడ్డి, సువర్ణ, జయప్రకాష్‌గుర్రంకొండ, నిమ్మనపల్లె, వాల్మీకిపురం మండలాలనుంచి 60 మంది సైన్సు టీచర్లు పాల్గొన్నారు.

## యువత మత్తుకు బానిసలు కారాదు
### - మెజిస్ట్రేట్ ఉమర్ ఫరూక్



తంబళ్లపల్లె, నవంబరు 24, ప్రభాతవార్త: నేటి యువత మత్తు పదార్థాలు, చెడు వ్యవసనాలకు బానిసలు కారాదని తంబళ్లపల్లె సివిల్ కోర్టు జడ్జీ, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షుడు ఉమర్ ఫరూక్ సూచించారు. శుక్రవారం స్థానిక టీఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటీఐలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ టీనేజీ వయసులో విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని చెడు సావాసాలకు దూరంగా ఉండాలన్నారు. తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని ఉపదేశించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు, ఎక్సైజ్ సీఐ మల్లిక, విద్యార్థులు చెడుదారులు వదిలి సన్మార్గంలో నడవాలని హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ నాగరాజు, ఎక్సైజు సీఐ మల్లిక, ఐటీఐ, అధ్యాపకులు, ఎక్సైజ్ సిబ్బంది కోర్టు సిబ్బంది, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిచ్చిపాటిపల్లె గ్రామంలోఘనంగా అయ్యప్ప అంబలం పూజ



ఖాజీపేటనవంబర్:24ప్రభాత వార్త

అయ్యప్ప శరణు గోష తో పిచ్చిపాటిపల్లే గ్రామం మారు మ్రోగింది. బుధవారం నాడు అయ్యప్ప స్వామి అంబుళం పూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. పిచ్చిపాటి పల్లే గ్రామానికి చెందిన పాపన మల్లికార్జున్ రెడ్డి స్వగృహంలో జరిగిన అయ్యప్ప స్వామి అంబులం పూజలో సుబ్బారావు,ధమాల్,రాఘవ రెడ్డి, గురు స్వాముల ఆధ్వర్యంలో ఆలపించిన భక్తి గీతాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పూజ అనంతరం అయ్యప్ప స్వాములకు పాపన మల్లికార్జున్ రెడ్డి బిక్ష ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామి అంబులం పూజకు అయ్యప్ప స్వాములు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమనికి ఖాజీపేట అయ్యప్ప స్వామి ఆలయ అధ్యక్షులు పత్తి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## యోగానంద ఫౌండేషన్ వారి సహకారంతో నూతన బోరు.



మైదుకూరు నవంబర్ 24, ప్రభాత వార్త,,

మైదుకూరు మండలం తిప్పిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీలోని ప్రకాష్ నగర్ కు బోరులొ నీరు తగ్గడం వలన వైస్సార్ కడప పట్టణంనకు చెందిన యోగానంద ఫౌండేషన్ ద్వారా నూతన బోరును వేయడం జరిగింది. బోర్ వెల్ ను సర్పంచ్ బండి నాగేంద్ర టెంకాయ కొట్టి ప్రారంభించారు, నూతన బోరు సక్సస్ కావడంతో గ్రామ ప్రజలు, సర్పంచ్ నాగేంద్ర ఫౌండేషన్ ప్రెసిడెంట్ స్వామి నాధంకుమరియుశ్యామ్‌కు ధన్యవాదములు తెలియచేసారు.

## సీ.సీ కెమెరాల నిర్మాణ పునరుద్ధరణ.

అర్బన్ సిఐ ఏ.పి మస్తాన్.



మైదుకూరు నవంబర్ 24, ప్రభాత వార్త.

మైదుకూరు పట్టణంలో ప్రజారక్షణ, భద్రతలో కీలకమైనటువంటి సీసీ కెమెరాలు మరమ్మత్తుకులోనై ఉండటంతో పట్టణ సీఐ మస్తాన్, ఎస్.ఐ ఘన మద్దిలేటిల చొరవతో మరమ్మతులు చేసి పునరుద్ధరించారు. సీసీ కెమెరాలు పునరుద్ధరించి కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేశారు. శ్రీకృష్ణదేవరాయ కూడలి,బైపాస్ రోడ్డు ,కడప రోడ్డు, బద్వేల్ రోడ్డు లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు అన్నింటిని పునరుద్ధరించారు. దీనితో మైదుకూరు పట్టణంలో దొంగతనాలకు నేరాలకు అడ్డుకట్ట వేసినట్లు అవుతుందని స్థానిక ప్రజల హర్షం వ్యక్తం చేశారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకమని షాపుల యజమానులు , పట్టణ ప్రజలు తమ నివాసాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ద్యేయం



ప్రొద్దుటూరు అర్బన్ , నవంబర్ 24, ప్రభాత వార్త :

బాబు గెలుపుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి నంద్యాల కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ 19వ రోజు మున్సిపల్ పరిధిలోని 21,17వ వార్డులు మోడంపల్లె, నడింపల్లె నందు తెలుగుదేశంపార్టీ సంక్షేమ పథకాల మానిపెస్టోను ఇంటింటా ప్రజలకు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ సెక్రెటరీ సిద్ధారెడ్డి నాగమునిరెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు మాజీ కౌన్సిలర్ పాములేటి నరసింహులు, చాంద్ బాషా, రూపనగుడి గిరి, షేక్ మహబూబ్ బాషా, సోములు, సురేష్ రెడ్డి, శివరాంరెడ్డి, ఆటో బాబయ్య, జయసింహ, గూడూరు దస్తగిరి, యస్ బాషా ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచలంకు మైదుకూరు నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు..

మైదుకూరు నవంబర్ 24, ప్రభాత వార్త,

పవిత్ర కార్తీక సోమవారం సందర్భంగా మైదుకూరు డిపో నుండి ఆదివారం ఉదయం 6గంటలకు, పోరుమామిళ్ల నుండి ఉదయం 7గంటలకు అరుణాచలంకు 5బస్సులు నడుతున్నట్లు డిపో మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. అరుణాచలేశ్వరుని దర్శనంతో పాటు కాణిపాకం సిద్ధివినాయకుని దర్శనం మరియు వేలూరు మహాలక్ష్మి, స్వర్ణ దేవాలయం దర్శించుకొని ఆదివారం రాత్రి అక్కడే బసచేసి సోమవారం ఉదయం గిరి ప్రదక్షణ, అరుణాచలేశ్వరుని దర్శించుకుని తిరిగి మంగళవారం తెల్లవారుజామున మైదుకూరు చేరుతుందని తెలిపారు.ఇందుకు గాను రాను పోను 1400రూపాయలు ఛార్జి ఉంటుందన్నారు.మైదుకూరు డిపో నుండి సూపర్ లగ్జరీ మరియు అల్ట్రా డీలక్స్ నడుస్తున్నాయన్నారు.ఈ అవకాశాన్ని ఈనెల 26, డిసెంబర్ 3,9మరియు 10తేదిలల్లో ఆన్లైన్ ద్వారా 9885448199 కు ఫోన్ చేసి బుక్ చేసుకోవలసినదిగా కోరారు,వార్తకు స్పందన...మైదుకూరు ఆర్టీసీ ఇన్ గేట్ ను అవుట్ గేట్ గా మార్చవలసినదిగా ప్రచురితమైనది. దీనికి స్పందించిన ఆర్టీసీ అధికారులు సోమవారం నుండి ట్రయల్ నిర్వహిస్తామని. డిసెంబర్ 1వ తారీకు నుండి పూర్తిగా ఇన్ గేట్ నుండి బస్సులు నడిస్తామన్నారు..

## ప్రతి పౌరుడికి ఓటు హక్కు అవసరం
### - కాంగ్రెస్ నేత మహ్మద్ అలీఖాన్

కడప వైద్యవిభాగం, నవంబరు 24, ప్రభాతవార్త: దేశంలో అర్హుడైన ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు పటాన్ మహ్మద్ అలీఖాన్ పేర్కొన్నారు. కడప నగరంలోని రవీంద్రనగర్‌లో గుల్కన్ మసీదు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఓటరు అవగాహన నమోదు పరిశీలన కేంద్రాన్ని ఆయన సందర్శించి అనంతరం మాట్లాడారు. ఓటు హక్కు ఉన్న వారు కూడా తమ ఓటుకు సంబంధించిన పూర్వాపరాలు పరిశీలించి అవసరమైన వారు తగు మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. ప్రభుత్వాలను ఎన్నుకునే వజ్రాయుధంగా ఓటును పరిగణించాలన్నారు. ఈ కార్యక్రమంలో గుల్కన్ మసీదు కమిటీ అధ్యక్షుడు చాంద్‌బాషా, న్యాయవాది హలీం, స్వచ్ఛంద కార్యకర్తలు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# బీటెక్‌రవి అరెస్టుతో భయపడేది లేదు



- ప్రతి కార్యకర్త బీటెక్ రవిలా మారిన వైనం
- రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడుతున్న జగన్
- అసెంబ్లీ పరిశీలకులు బుగ్గయ్యచౌదరి

పులివెందుల, నవంబర్ 24, ప్రభాతవార్త : పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవిని అరెస్టు చేసినా భయపడేది లేదని, ప్రతి కార్యకర్త పులివెందుల ప్రాంతంలో బీటెక్ రవిలా మారి జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడమే ధ్యేయంగా పాటుపడుతున్నారని పులివెందుల అసెంబ్లీ పరిశీలకుడు బుగ్గయ్యచౌదరి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు లోను చేసి పులివెందులలో పోటీ లేకుండా చేసుకోవాలని జగన్‌మోహన్‌రెడ్డి కుటిల రాజకీయాన్ని పన్నుతున్నాడని తెలిపారు. ఎంతమందిని అరెస్టు చేసినా జైలుకు వెళ్తాం మళ్లీ రాజ్యాంగం ఇచ్చిన హక్కుతో బెయిల్ తెచ్చుకుంటామని, అంతేకానీ భయపడి వెనుదిరిగేది లేదన్నారు. పులివెందులలో జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం నాలుగేన్నరేళ్లలో ఆరు లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, 1.5లక్షల కోట్లు సంక్షేమ పథకాలకు ఉపయోగించారని, మిగిలిన 4.5లక్షల కోట్లు ఎక్కడికి వెళ్లాయని ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు రెండు లక్షల కోట్లు బకాయిలు ఉన్నాయని, అవి చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకునే స్థాయిలో ఉన్నారన్నారు. మూడురాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు, అంగన్వాడీ వర్కర్లకు, పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం దారుణం అన్నారు. విలాసాల కోసం రూ.433కోట్లతో వైజాగ్‌లో ప్యాలెస్ అవసరమా? ఆ డబ్బులతో జీతాలు చెల్లించవచ్చు కదా అని ప్రశ్నించారు. బీటెక్ రవిని స్నేహపూర్వకంగా ఎంపీ సీఎం రమేష్‌నాయుడు కలిస్తే తెలుగుదేశం, బీజేపీతో దోస్తీ అని సాక్షిలో కథనాలు వెలువడటం బురదజల్లే కార్యక్రమం తప్ప ఇంకేమీ కాదన్నారు. బీజేపీతో దోస్తీగా ఉండి పనులు చేయించుకునేది ఎవరో ప్రజలందరికీ తెలుసునన్నారు. బీటెక్ రవికి ఒక దెబ్బ తగిలినా ప్రతి కార్యకర్త బీటెక్ రవిలా మారి తాడేపల్లెగూడెం పనునాదులు కదిలిస్తారన్నారు. ఇప్పటికైనా వైసీపీ శ్రేణులు బుద్ధి మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, భాస్కర్‌రెడ్డి, అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, ఫణీల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జిఒలు సరే... ప్రారంభోత్సవాలు ఎప్పుడు? పంతగాని నరసింహప్రసాద్



రైల్వేకోడూరు రూరల్, నవంబరు 24 ప్రభాతవార్త రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఇరిగేషన్ సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని, 2007 నుంచి పలు ప్రాజెక్టులకు తట్టడు మట్టి వేసిన సందర్భాలు లేవని ఎద్దేవా చేశారు. ఇటీవల రైల్వేకోడూరు శాసనసభ్యులు 215 కోట్లతో సోమశిల బ్యాక్‌వాటర్‌ను చిట్వేలికి తెప్పిస్తానని జిఒ సృష్టించడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని విమర్శించారు. ముఖ్యంగా వారు ఇచ్చిన ప్రకటనల్లో 10 ఎకరాలకు కూడా నీళ్లు తెప్పించే భాగ ్యం లేదని పంతగాని విమర్శించారు. ఒకవేళ అదేవిధంగా కాంట్రాక్టర్లు చేపట్టడానికి వచ్చిన సందర్భంలో తనవంతు సహకారంగా టెంకాయలు, పూలు, సామగ్రిని అందజేస్తామని, ఇప్పటికీ కాంట్రాక్టర్లు రైల్వేకోడూరు పేరు చెబితే గగ్గోలు పడి పారిపోతున్నారని అన్నారు. ఈ కార ్యక్రమంలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రతి సమస్యను
# చిత్తశుద్ధితో పరిష్కరించండి
## - జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్



బి.కొత్తకోట, నవంబరు 24, ప్రభాతవార్త: ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి చిత్తశుద్ధితో పరిష్కారానికి కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అధికారులను ఆదేశించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం అన్నమయ్య జిల్లా జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఆధ్వర్యంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బి.కొత్తకోట నగర పంచాయతీలతో పాటు మండలంలోని మారుమూల గ్రామాల ప్రజల నుంచి 103 సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన ప్రతి సమస్యను ప్రజలను అడిగి పరిష్కారానికి సంబంధిత శాఖాధికారులతో చర్చించి అక్కడికక్కడే పరిష్కారానికి ఆదేశించారు. మరికొన్ని సమస్యలు యుద్ధ ప్రాతిపదికన క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎక్కువగా రెవెన్యూ శాఖ నుంచి 41 సమస్యలు పంచాయతీరాజ్ శాఖ, హౌసింగ్ శాఖల నుంచి 12 చొప్పున సమస్యలు రూరల్ డెవలప్‌మెంట్, సివిల్ సప్లై, మున్సిపాలిటీ శాఖల నుంచి 5 సమస్యలు, విద్యుత్తు, ఆరోగ్యశాఖల నుంచి మూడేసి సమస్యలు, పంచాయతీరాజ్, ఇంజినీరింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖలు, ఇతర సమస్యలు 11 జేసీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి అధికార యంత్రాంగం చొరవ చూపాలన్నారు. దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మరియు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు అందించడంలో అధికారులు పక్షపాతం లేకుండా ప్రతి లబ్ధిదారునికి అభివృద్ధి ఫలాలు అందించడానికి శాయశక్తులకు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, మండల రెవెన్యూ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, వైసీపీ నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రషంలో రోజు రోజుకు చంద్రబాబుకు పెరుగుతున్న జనాధరణ
## - అమీర్‌బాబు, లక్ష్మీరెడ్డి, మన్‌మోహన్‌రెడ్డి..



కడప వైద్యవిభాగం, నవంబరు 24, ప్రభాతవార్త: రాష్ట్రంలో రోజు రోజుకు చంద్రబాబుకు ప్రజల ఆధరణ పెరుగుతోందని కడప నియోజకవర్గ తెదేపా మాజీ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు, ఆలంఖాన్‌పల్లె తెదేపా సీనియర్ నాయకుడు లక్ష్మీరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు మన్‌మోహన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం నగరంలోని 8వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. 6వ డివిజన్‌కు చెందిన నాగమల్లేషు, 8వ డివిజన్‌కు చెందిన సాదిక్‌తో పాటు పది కుటుంబాలు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాయిపేటలో ఘనంగా అయ్యప్ప స్వామి గ్రామోత్సవం
## - అయ్యప్ప స్వాములకు అన్నదానం



కడప వైద్యవిభాగం, నవంబరు 24, ప్రభాతవార్త: కడప నగరం సాయిపేట వెంగ గురుని మఠం, శివాలయం వద్ద అయ్యప్పస్వామి గ్రామోత్సవం ఘనంగా జరిగింది. 23వ తేదీ గురువారం ఉదయం 4.30 నుంచి గణపతి హోమం, అయ్యప్ప స్వామికి అభిషేకం, సాయంత్రం అయ్యప్పస్వామి పురవీధుల గుండా గ్రామోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వాములు డీవీఎస్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, నీలం సుబ్బయ్య, నాగముని, శివలు మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుంచి అయ్యప్పస్వామి పూజలు నిర్వహిస్తున్నామని ఈసారి 18వ సారి భక్తిశ్రద్ధలతో సాయిపేట పురవీధుల గుండా అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించామన్నారు. 25వ తేదీ అయ్యప్ప స్వామికి అంబల పూజ కార్యక్రమం

## అన్ని రంగాలలో
## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం



ప్రొద్దుటూరు నవంబర్ 24 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జి జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి సతీమణి మోనికా రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని కొర్రపాడు రోడ్డు వినాయక షాపింగ్ కాంప్లెక్స్ లో నిర్వహించిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం మండల కన్వీనర్ ధనిరెడ్డి విశ్వనాథరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, పట్నం మా భాష, గగ్గుటూరు గౌస్ మొహిద్దిన్, వెలవలి పద్మనాభ రెడ్డి, తమ్మిశెట్టి శ్రీనివాసులు, తమ్మిశెట్టి సురేంద్ర, పెన్నానగర్ మజీద్, మేరువ మూర్తి, మధుబాబు, కమాల్ బాషా, ఆచార్య కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, సుబ్రహ్మణ్యం, డిష్ నరసింహ, ఓబులేసు, ఆర్ ఎంపి ప్రసాద్, భానుమతి, చౌటపల్లి శివ నరసింహులు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ అయోధ్య రామ అక్షింతల శోభాయాత్ర..



మైదుకూరు నవంబర్ 24, ప్రభాత వార్త, మైదుకూరు పట్టణ,మండల పరిసర గ్రామాల హిందూ బంధువు లందరు ఆహ్వానము మేరకు శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రభవ్యమయిన అయోధ్య రామ మందిర నిర్మాణము పూర్తి అయి జనవరి 22 తారీకున జగజ్జేయమానంగా జరగబోవు శ్రీరామచంద్రుని యొక్క ప్రతిష్టా మహోత్సవం పురస్కరించుకొని అఖండ భారతదేశంలోని ప్రతి హిందూ కుటుంబానికి అయోధ్య నుండి పంపబడిన అక్షింతలు అందించాలని అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్ట్ ఆలోచన ప్రకారంగా మైదుకూరులోని ప్రొద్దుటూరు రోడ్ లో ఉన్నటువంటి బైపాస్ నుండి శ్రీ అయోధ్య రామ అక్షింతల శోభాయాత్ర ప్రారంభించడం జరిగింది. మన భావి తరాలకు గొప్ప చరిత్రగా చెప్పే అయోధ్య రామ మందిర నిర్మాణ సమర్పణ అభియాన్ మహోత్సవం నందు విశేషంగా పాల్గొన్న మనం ఈ మహోత్సవం కూడా మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి హిందూ బంధువు కుటుంబముతో సంప్రదాయ వస్త్రధారణతో పాల్గొని ఆ శ్రీరామచంద్రుని కృపా కటాక్షాలు పొందడం జరిగింది. 21 రోజులు పూజ నిర్వహించి ఆ తర్వాత అయోధ్య రామ మందిరం అక్షింతలు వితరణ జరుగుతుందని ఆలయ ప్రాంగణం నుండి తెలపడం జరిగింది. 108 సార్లు రామ నామం జపించి కార్యక్రమాన్ని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక సభ్యులు మైదుకూరు కంద సభ్యులు హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## రాజంపేటలో డిసెంబరు 1న అయ్యప్పస్వామి గ్రామోత్సవం
## గోడపత్రాలను ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త రాజంపేట పట్టణం జాతీయ రహదారిలో భువనగిరిపల్లె ముఖద్వారం సమీపంలో వెలసిన అయ్యప్పస్వామి ఆలయం ఆధ్వర్యంలో డిసెంబరు 1న అంగరంగవైభవంగా గ్రామోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటి నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పాల ప్రకాష్, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, కోశాధికారి దాము ఆచారి, ఆలయ గురుస్వామి సత్యనారాయణస్వామిలు మాట్లాడుతూ 1న గ్రామోత్సవంలో భాగంగా హరిహరశుతుడు అయ్యప్పస్వామి ఊరేగింపు పట్టణ పురవీధుల్లో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ పురోహితులు కాళీచరణ్, ఆలయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు నాగరాజు గురుస్వామి, గ్రానైట్ సుధా, ఆదినారాయణ, ఐసి వెంకటరెడ్డి, రమేష్‌బాబు, పులి క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఉరుసు మహోత్సవం



రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త గ్రామీణ ప్రాంతాల్లో నేటికి ఉరుసు కార్యక్రమాన్ని హిందూ ముస్లిం సోదరులు ఐక్యతగా కలిసి చేస్తారని, మత సామరస్యానికి ఉరుసు మహోత్సవాలు ప్రతీక అని జనసేన నియోజకవర్గ నేత యల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. నందలూరులో వెలసిన శ్రీశ్రీ హజరత్ మగ్దుంబాబా ఉరుసు మహోత్సవంలో పాల్గొన్నారు. ఉరుసు మహోత్సవానికి వచ్చిన శ్రీనివాసరాజును ఉరుసు కమిటి సభ్యులు ఘనస్వాగతం పలికారు. ఉరుసు సందర్భంగా హజరత్ మగ్దుంబాబాకు ప్రత్యేక చాదర్‌ను శ్రీనివాసురాజు, సోదరుడు వివరామరాజులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో నందలూరు ఉపసర్పంచ్ ఇబ్బు, ఎంపిటిసి సుభాన్, అజీజ్, బిజెపి మైనార్టీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు షబ్బీర్‌అహ్మద్, షాకీర్, రాజంపేట నేతలు సింగంశెట్టి నరేంద్ర, నాసిర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. మగ్దుంబాబా దర్గా అభివృద్ధికి 50 వేల విరాళాన్ని ఉరుసు మహోత్సవ కమిటి సభ్యులకు శ్రీనివాసరాజు అందజేశారు.

## అయ్యప్ప గ్రామోత్సవానికి 50 వేలు వితరణ

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లెలో డిసెంబరు 4న జరగనున్న అయ్యప్పస్వామి గ్రామోత్సవానికి జనసేన నేత శ్రీనివాసరాజు 50 వేల రూపాయల ఆర్థికసాయాన్ని అయ్యప్ప సేవా సమాజం అధ్యక్షుడు బాలాంజనేయులుకు అందజేశారు. గ్రామోత్సవానికి ఆర్థిక సహకారం అందించిన శ్రీనివాసరాజుకు అయ్యప్ప సేవాసమాం సభ్యులు సమ్మెట శివప్రసాద్, గుండు జనార్దన్‌రెడ్డి, తోట శివశంకర్, సుధాకర్, మురళి, సుబ్బరాయుడు, సోమశేఖర్ కృతజ్ఞతలు తె లిపారు.

## స్థానిక ఎమ్మెల్యే ప్రజలతో తిరిగితే సమస్యలు తెలుస్తాయి
## - కడప నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి మాధవి



కడప వైద్యవిభాగం, నవంబరు 24, ప్రభాతవార్త: కడప ఎమ్మెల్యే నగరాన్ని అభివృద్ధి చేశామని ఎక్కడ చేశారో చూపించాలని తెదేపా కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆర్.మాధవిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో 3వ డివిజన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రజలతో తిరిగితే ప్రజల సమస్యలు తెలుస్తాయని ఎమ్మెల్యేను విమర్శించారు. ఈ కార్యక్రమంలో 3వ డివిజన్ స్థానికులు రామకృష్ణ, శీను, సుబ్బయ్య, భాస్కర్, రమణారెడ్డి, టీడీపీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెజ్లింగ్ క్రీడకు అంతర్జాతీయంగా ప్రాముఖ్యత
## ప్రతిభ చూపితే అద్భుత అవకాశాలు
## జెఎన్‌టియుఎ స్పోర్ట్స్ సెక్రటరి బి.జోజిరెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త రెజ్లింగ్ క్రీడకు అంతర్జాతీయంగా ఎంతో ప్రాముఖ్యత ఉందని, ఈ క్రీడలో ప్రతిభ చూపే విద్యార్థులకు, క్రీడాకారులకు అద్భుత అవకాశాలు ఉంటాయని జెఎన్‌టియు అనంతపురం యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్



సెక్రటరి బి.జోజిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జెఎన్‌టియు ఇంటర్ యూనివర్శిటీ రెజ్లింగ్ ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పోటీలను ఆయన స్థానిక అన్నమచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణతో కలిసి ప్రారంభించారు. హోరాహోరిగా విద్యార్థులు రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరీర షౌష్టంతో పాటు సంపూర్ణ ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యం ఉంటుందన్నారు. రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు, ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చు అన్నారు. ఇక్కడ ఎంపికైన విద్యార్థులు ఈనెల 28 డిసెంబరు 1 వరకు చండీగర్ యూనివర్శిటీలో జరిగే అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ రెజ్లింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటిఎస్ ఫిజికల్ డైరెక్టర్ నాగముని పాల్గొన్నారు. -జాతీయ పోటీలకు ఎంపికైన విద్యార్థులు వీరేకె.సాయివిఘ్నేశ్వర్‌రెడ్డి(ఎఐటిఎస్ రాజంపేట), జె.హరిప్రసాద్(వేము కాలేజ్, చిత్తూరు), కె.బి.ఖాదర్‌బాషా(ఎఐటిఎస్ రాజంపేట), కె.జగన్‌మోహన్‌రెడ్డి(ఎఐటిఎస్ రాజంపేట), కె.వెంకటేశ్(ఎఐటిఎస్ కడప), కె.సుష్మిత(ఎఐటిఎస్ రాజంపేట), కె.అర్చన(ఎస్‌పిసి తిరుపతి), మునిశేఖర్(ఎఐటిఎస్ రాజంపేట), సి.వందన(కెఎస్‌ఆర్‌ఎం కడప), పి.సుమన్ (ఎఐటిఎస్ రాజంపేట), పి.విష్ణు(జెఎన్‌టియు అనంతపురం), డి.అభిషేక్(నారాయణ గూడూరు), కె.వంశీకృష్ణ(ఎస్‌విసి తిరుపతి)లు రెజ్లింగ్ పోటీల్లో ప్రతిభ చాటినట్లు జెఎన్‌టియు సెక్రటర్ ఆఫ్ కోర్సు కౌన్సిల్ బి.జోజిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఎస్ కోచ్ అండ్ రెఫరీలు కె.గణేష్, పి.రేణుకా, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఎస్.సైఫుల్లాలు పాల్గొన్నారు.

## ఓటు ఆయుదాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి
## ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి

రాజంపేట అర్బన్, నవంబరు 24 ప్రభాతవార్త ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుదంతో సమానమని ఆర్‌డిఓ జి.రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో ఎస్‌విఇఇపి కార్యక్రమంలో భాగంగా ఓటుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి వెంటనే ఓటు హక్కును పొందాలని కోరారు. ఆన్‌లైన్‌లో, నివాసం ఉండే ప్రాంతంలో ఓటును చేర్చుకోవాలని కోరారు. ఓటు అనే ఆయుదంతో ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే యువత నిర్ణయాత్మకశక్తిగా మారాలన్నారు. ప్రజలను కూడా ఓటుహక్కుపై చైతన్యం చేయాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశిల్దారు ఎం.సుబ్రమణ్యంరెడ్డి, అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాల అమలు జగన్ తోనే సాధ్యం
## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనే సీఎంగా రావాలి
## ప్రొద్దుటూరు మరింత అభివృద్ధి రాచమల్లుతోనే సాధ్యం



ప్రొద్దుటూరు నవంబర్ 24 ప్రభాతవార్త రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు తొలగించేందుకు సీఎం జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మరోమారు సీఎంగా జగన్ నే ఎన్నుకోవాలని ప్రొద్దుటూరు నియోజకవర్గం మరింత అభివృద్ధి ఎమ్మెల్యే రాచమల్లతోనే సాధ్యమని మున్సిపల్ చైర్ పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు తెలిపారు. ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని ఐదో వార్డులో వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు 5వ వార్డు వైసిపి ఇంచార్జి కామిశెట్టి రవితేజ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఏ ఎందుకు కావాలంటే ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక సమాజం అసమానతలు తొలగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి లబ్ధి చేకూరిందన్నారు. భవిష్యత్తులో తిరిగి సంక్షేమ పథకాలు అమలు కావాలంటే రాబోయే ఎన్నికలలో సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రొద్దుటూరు ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు వైసీపీ పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో ఒక 5వ వార్డుకే సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు నేరుగా 22 కోట్ల 66 లక్షల 419 రూపాయలు లబ్ధి చేకూరగా స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో 87 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. భవిష్యత్తులో మరింత సంక్షేమం అభివృద్ధి కావాలంటే రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తిరిగి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా రాచమల్ల శివప్రసాద్ రెడ్డిని ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు అనంతరం చైర్పర్సన్ జింకా విజయలక్ష్మి వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి తో కలిసి ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ పోలీస్ కంప్లైంట్ సభ్యులు కాకర్ల నాగేశేషా రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి కౌన్సిలర్లు కమాల్ భాష ఇర్ఫాన్ భాష మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ వైసిపి నాయకులు మీగడ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి శాస్త్రసవేత్తగా ఎదగాలి
## - సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే




రాయచోటి రూరల్, నవంబరు 24, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి శాస్త్రవేత్తగా ఎదగాలని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని రవి హాలు రహదారి మార్గంలో ఇంటర్‌నేషనల్ మెరిట్ హైస్కూలు కలామ్స్ విజన్ ప్రోగ్రాం డైరెక్టర్ వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కలాం విజన్ ఎక్స్‌పో 2023ను ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, రాయలసీమ జోన్ కమాండెంటల్ మహేష్‌కుమార్ తదితరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అమలు చేస్తున్న పథకాలు, సదుపాయాలను సద్వినియోగం చేసుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.